క్లుప్తంగా

ఆదిత్యున్ని దర్శించుకున్న బాలూనాయక్



బాలూనాయక్‌కు జ్ఞాపిక అందజేస్తున్న సూపరింటెండెంట్

అరసవల్లి : ప్రత్యక్ష దైవం అరసవల్లి సూర్యనారాయణ స్వామిని రాష్ట్ర పంచాయతీరాజ్ ఇంజినీర్ ఇన్ చీఫ్ (ఈఎన్‌సీ) బి.బాలూనాయక్ గురువారం దర్శించుకున్నారు. ఈయనకు ఆలయ సంప్రదాయం ప్రకారం సూపరింటెండెంట్ కృష్ణమాచార్యులు గౌరవ స్వాగతం పలికి అంతరాలయ దర్శనం చేయించారు. అనంతరం ఆలయ విశిష్టతను అర్చకులు వివరించారు. కార్యక్రమంలో పీఆర్ ఎస్ఈ వి.ఎస్.ఎన్.మూర్తి, పి.ఆర్.ఇంజినీర్ల సంఘ జిల్లా అధ్యక్షుడు కేసీహెచ్ మహంతి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ధనుర్మాస మేలుకొలుపులు



బలగలో భజన చేస్తున్న భక్తులు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పలు చోట్ల ధనుర్మాసం సందర్భంగా మేలుకొలుపులు నిర్వహిస్తున్నారు. బలగలో హరేరామ మందిరంలో సభ్యులు తెల్లవారుజామున కీర్తనలు ఆలపిస్తూ ఇంటింటికి వెళ్లి బియ్యం సేకరించారు. ధనుర్మాసం పూర్తయ్యాక అన్నదానానికి బియ్యం వినియోగిస్తారు. పాతశ్రీకాకుళంలోని కల్యాణ వేంకటేశ్వరస్వామి భజన బృందం, కొన్నావీధి భీమేశ్వర భజన మండలి కూడా ధనుర్మాస మేలుకొలుపులు నిర్వహించారు.

ధాన్యం వాహనాలను సద్వినియోగం చేసుకోవాలి



వాహనాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ సీతంనాయుడు

ఎచ్చెర్ల: రైతుల నుంచి సమీకరించిన ధాన్యాన్ని మిల్లులకు తరలించే వాహనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని లావేరు జెడ్పీటీసీ సభ్యుడు మీసాల సీతంనాయుడు తెలిపారు. లావేరు మండలం మురపాక గ్రామంలో ధాన్యం తరలింపు వాహనాన్ని గురువారం ప్రారంభించారు. దళారుల బారిన పడకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలన్నారు. విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ప్రగడ వంశీ మాట్లాడుతూ రూ.2,180లకు క్వింటా కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం సంయుక్త కార్యదర్శి శ్రీనివాస నాయుడు, పెయ్యల లక్ష్మణరావు, తేనెల సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

వాండ్రంగిలో వైద్య శిబిరం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

జి.సిగడాం: ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా వాండ్రంగి హెల్త్ క్లినిక్‌లో గురువారం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సర్పంచ్ సాకేటి నాగరాజు ప్రారంభించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులకు వైద్యులు సూచించారు. అనంతరం రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందించారు. హెల్త్ సూపర్‌వైజర్ భాస్కరరావు, ఎంఎల్‌హెచ్‌పీ సంధ్యారాణి, ఏఎన్ఎం అన్నపూర్ణ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

అయోధ్య రాముని అక్షింతల పంపిణీ



అక్షింతలతో ఆలయ అర్చకులు, ధర్మకర్త

శ్రీకాకుళం కల్చరల్: అయోధ్య శ్రీరాముని క్షేత్రం నుంచి పవిత్ర అక్షింతలను విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు అందజేశారని, వాటిని జనవరి 1 నుంచి భక్తులకు అందజేస్తామని మంగువారితోట సంపత్ వినాయక ఆలయ ధర్మకర్త కొండా రాంబాబు, అర్చకులు మోహన కృష్ణమాచార్యులు గురువారం తెలిపారు. 1 నుంచి 3వ తేదీ వరకు దేవాలయం వద్ద భక్తులు స్వీకరించాలని కోరారు.

ఉల్లాసంగా 'ఆడుదాం ఆంధ్రా'

గార:

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఆడుదాం ఆంధ్రా పోటీలు ఉత్సాహభరితంగా సాగాయి. జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు మార్పు ధర్మారావు పోటీలను ప్రారంభించారు. కొద్దిసేపు కబడ్డీ, వాలీబాల్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. మరోవైపు కె.మత్స్యలేశం గ్రౌండ్‌లో క్రికెట్ పోటీలు హోరాహోరీగా సాగుతున్నాయి. కార్యక్రమంలో రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ ముంజేటి కృష్ణమూర్తి, ఎంపీటీసీ ఆరంగి రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



గార: యువకులతో సరదాగా కబడ్డీ ఆడుతున్న జెడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు మార్పు ధర్మారావు

ఎచ్చెర్ల: క్రీడలతోనే మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎంపీపీ మొదలవలస చిరంజీవి తెలిపారు. మండలంలోని డి.మత్స్యలేశం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఆడుదాం–ఆంధ్రా ఆటల పోటీలను గురువారం ప్రారంభించారు. మండల జేసీఎస్ కన్వీనర్ మూగి శ్రీరాములు, మండల విప్ బగ్గు రాజారావు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ నక్క కృష్ణమూర్తి, సర్పంచ్ మూగి ఇక్షిత, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడలను సద్వినియోగం చేసుకోవాలి

ఎచ్చెర్ల: ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం–ఆంధ్రా క్రీడా పోటీలను యువత సద్వినియోగం చేసుకోవాలని లావేరు జెడ్పీటీసీ సభ్యుడు సీతంనాయుడు తెలిపారు. లావేరు మండలం మురపాక గ్రామంలోని జగతిపుట్ట క్రీడా మైదానంలో క్రీడా పోటీలను గురువారం ప్రారంభించారు. గుంటుకుపేట సర్పంచ్ కొన్ని సత్యం, హెచ్ఎం ప్రభాకరరావు, ఉపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జి.సిగడాం మండలంలో..

జి.సిగడాం: మండలం పరిధిలోని ఆనందపురం, అబోతులపేట గ్రామాల్లో ఆడుదాం ఆంధ్రా పోటీలను వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు చిత్తిరి మోహన్ గురువారం ప్రారంభించారు. పంచాయతీ కార్యదర్శి పైల జయరాం, మాచర్ల గోపాలం, ముంతా హేమంత్ కుమార్, వావిలపల్లి వైకుంఠం, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



ఎచ్చెర్ల: వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ చిరంజీవి



ఎచ్చెర్ల: లావేరు మండలం మురపాకలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న జెడ్పీటీసీ సీతంనాయుడు



జి.సిగడాం: ఆనందపురంలో క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న చిత్తిరి మోహన్

ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలి

ఎచ్చెర్ల: విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ మొదలవలస చిరంజీవి అన్నారు. డి.మత్స్యలేశం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం సమకూర్చిన ట్యాబ్‌లను గురువారం పంపిణీ చేశారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన డిజిటల్ బోర్డును ప్రారంభించారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం పెట్టాలని, పరిశుభ్రతకు ప్రాధాన్యతనివ్వాలన్నారు. జేసీఎస్ ఇన్‌చార్జ్ మూగి శ్రీరాములు, మండల విప్ బగ్గు రాజారావు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ నక్క కృష్ణమూర్తి, సర్పంచ్ మూగి ఇక్షిత పాల్గొన్నారు.



ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్న ఎంపీపీ చిరంజీవి

ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం

శ్రీకాకుళం: జిల్లా కేంద్రంలోని ఇందిరా విజ్ఞాన్‌భవన్‌లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద గురువారం పార్టీ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పి.పరమేశ్వరరావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీసీసీ ఉపాధ్యక్షులు బి.సత్యవతి, ప్రధాన కార్యదర్శి ఎస్.అన్నాజీరావు, రెల్ల సురేష్, మధుసూదనరావు, ఈశ్వరి, గోవిందరావు, రాంప్రసాద్, నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు పరమేశ్వరరావు

ప్రొబేషన్ డీఎస్పీ పల్లెనిద్ర

శ్రీకాకుళం రూరల్: మండల పరిధిలోని పెదగనగళ్ల వానిపేటలో మత్స్యకారులతో ప్రొబేషన్ డీఎస్పీ చప్పిడి రాజా గురువారం పల్లెనిద్ర నిర్వహించారు. అంతకుముందు గ్రామస్తులకు ఎన్నికలపై అవగాహన సదస్సు నిర్వహించారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో ఎటువంటి తగాదాలకు ఆస్కారం లేకుండా గ్రామస్తులు కలిసికట్టుగా ఉండాలన్నారు. పందేలు వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. బాల్య వివాహాలను నిరోధించాలని సూచించారు. కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ విజయకుమార్, మాజీ సర్పంచ్ గురుమూర్తి, గ్రామస్తులు పాల్గొన్నారు.



పల్లెనిద్ర చేపట్టిన ప్రొబేషన్ ఎస్పీ చప్పిడి రాజా

భక్తిశ్రద్ధలతో అధ్యయనోత్సవం



శ్రీరాముడిని స్తుతిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: తిరుప్పావై ఉత్సవాలలో భాగంగా జరుగుతున్న అధ్యయనోత్సవాల సందర్భంగా సీతారాముల విగ్రహాలకు నివేదనలు సమర్పించారు. పాలకొండ రోడ్డులోని కోదండ రామాలయంలో అర్చకులు బంకుపల్లి శేషాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి అధ్యయన ఉత్సవం నిర్వహించారు. పదిరోజుల పాటు ఉత్సవం జరుగుతుందని తెలిపారు.

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయం



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ చిరంజీవి

ఎచ్చెర్ల: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పనిచేస్తుందని ఎంపీపీ చిరంజీవి అన్నారు. మండలంలోని డిమత్స్యలేశం గ్రామంలోని జీజీఎంపీ నిధులు సుమారు రూ.10 లక్షల అంచనా వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులను గురువారం ప్రారంభించారు. నిర్మాణాల్లో నాణ్యతాప్రమాణాలను పాటించాలన్నారు. జేసీఎస్ ఇన్‌చార్జ్ మూగి శ్రీరాములు, మండల విప్ బగ్గు రాజారావు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ నక్క కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌ఏపై దాడి

గార: మండలంలోని వాడాడ పంచాయతీలో వీఆర్‌ఏగా పనిచేస్తున్న చింతు యర్రప్పపై స్థానిక సర్పంచ్ దాడిచేయడంపై పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో వలంటీర్లు, విద్యార్థుల సమక్షంలో సర్పంచ్ తనను కొట్టడంతో పాటు గొంతు బలంగా నొక్కారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కుర్చీలు తక్కువ తెచ్చామన్న కారణంగా దాడి జరిగినట్లు చెబుతున్నారని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ ఎన్.కామేశ్వరరావు బుధవారం తెలిపారు.

క్రమశిక్షణతో మెలగాలి



నగదు ప్రోత్సాహకం అందజేస్తున్న హెచ్ఎం రామ్మూర్తి

పాతపట్నం: విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని పెద్దసీది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం బి.రామ్మూర్తి అన్నారు. పాఠశాలలో 9, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ రూ.వెయ్యి చొప్పున హైదరాబాద్‌కు చెందిన ఉల్లాస్ సంస్థ సమకూర్చిన నగదు ప్రోత్సాహకాన్ని గురువారం అందజేశారు.

ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యుడు ప్రసన్నకుమార్, గిరి, ఎం.సింహాచలం, మధుసూదనరావు, రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైభవంగా గ్రామ సందర్శన యాత్ర



కొత్తూరులో తిరువీధి నిర్వహిస్తున్న భక్తులు

కొత్తూరు: స్థానిక పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం నుంచి సీతారామాలయం వరకు అయోధ్య అక్షింతలను బీజేపీ ఆధ్వర్యంలో గ్రామ సందర్శన యాత్ర గురువారం నిర్వహించారు. మండలంలోని బలద, కడుము, కొత్తూరుతోపాటు పలు గ్రామాల భక్తులకు అక్షింతలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రవచనకర్త యాలాల శ్రీనివాసరావు మాట్లాడుతూ అక్షింతలను శుభ కార్యాల్లో ఉపయోగిస్తే అంతా మంచే జరుగుతుందన్నారు. అయోధ్య మందిరం జనవరి 22న ప్రారంభం అవుతున్నందున ఈ కార్యక్రమాన్ని టీవీలు, తెరల్లో తిలకించాలన్నారు. విశ్వహిందూ పరిషత్ ఉత్తరాంధ్ర ప్రముఖ్ సూర్యనారాయణ, జిల్లా కార్యదర్శి వి.ప్రసాదరావు, మండల కన్వీనర్ సి.హెచ్.నర్సింహారావు, టీటీడీ ఆధ్యాత్మిక మండలి మండల కన్వీనర్ పొగిరి రవి, జి.మన్మథరావు పాల్గొన్నారు.

మేట్లు బాధ్యతగా పనిచేయాలి



మేట్లకు శిక్షణ ఇస్తున్న ఏపీడీ శైలజ

మెళియాపుట్టి: ఉపాధి హామీ పనులు చేసేటప్పుడు మేట్లు బాధ్యతగా మెలగాలని టెక్కలి ఏపీడీ శైలజ అన్నారు. స్థానిక ఉపాధి హామీ కార్యాలయం ఆవరణలో ఉపాధి మేట్లకు గురువారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి విచ్చేసి పలు విషయాలను వివరించారు. ఉపాధి పనుల్లో మేట్లు కీలక పాత్ర పోషించాల్సి ఉంటుందన్నారు. వేతనదారులకకు పని దినాల కల్పనకు దగ్గరగా ఉన్న వేతనదారులను తప్పనిసరిగా పనిలోకి తీసుకురావాలన్నారు. సమయపాలన పాటిస్తూ.. నిర్ధిష్ట వేతనాలు అందేలా కొలతలు ఇచ్చి, మస్టర్ నిర్వహణ సక్రమంగా చేయాలన్నారు. పనికి హాజరైన ప్రతీ వేతనదారునికి హాజరువేయాలన్నారు. ఏపీఓ రవి, సాంకేతిక సహాయకులు ఎం.తిరుపతిరావు, క్షేత్ర సహాయకులు భాస్కరరావు, కె.సింహాచలం పాల్గొన్నారు.

వైవీ సుబ్బారెడికి ఘన స్వాగతం



వైవీ సుబ్బారెడ్డికి స్వాగతం పలుకుతున్న జిల్లా నాయకులు

ఎచ్చెర్ల క్యాంపస్: జిల్లా పర్యటనకు విచ్చేసిన వైఎస్సార్‌సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డికి కుశాలపురం బైపాస్ కూడలి వద్ద జిల్లా నాయకులు గురువారం ఘన స్వాగతం పలికారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కృష్ణదాస్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్, ఎమ్మెల్సీ నర్తు రామారావు, కళింగ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ పేడాడ తిలక్, నాయకులు ఎన్ని ధనుంజయరావు తదితరులు ఉన్నారు.

దీర్ఘకాలిక వ్యాధులపై దృష్టి సారించండి

● ఎఫ్‌డీపీ నోడల్ ఆఫీసర్ ప్రసాదరావు

పోలాకి: ప్రభుత్వం ప్రజారోగ్యం దృష్టిలో ఉంచుకుని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఫ్యామిలీ డాక్టర్ ప్రొగ్రం లోని వైద్య శిబిరాల్లో దీర్ఘకాలిక వ్యాధులపై దృష్టి సారించాలని జిల్లా నోడల్ అధికారి ఎం.ప్రసాదరావు వైద్య సిబ్బందికి సూచించారు. రాళ్లపాడులోని వైద్య శిబిరాన్ని గురువారం తనిఖీ చేశారు. రోగుల వివరాల నమోదు, వారికి కేటాయించిన పోర్టల్ ద్వారా మందుల సరఫరా తదితర అంశాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎల్‌సీడీసీ కార్యక్రమాన్ని ఆశ కార్యకర్తల ద్వారా రోజుకు 20 ఇళ్లల్లో సర్వే చేస్తున్నట్లు తెలిపారు. ఇంటిలోని ప్రతి ఒక్కరినీ పరిశీలించి వారి వివరాలు నమోదు చేస్తున్నట్లు వివరించారు. కుష్టు వ్యాధిపై క్షేత్రస్థాయిలో అవగాహన కలిగించటం ద్వారా మాత్రమే వ్యాధి నిర్మూలన జరుగుతుందన్నారు. డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వాన సురేష్‌కుమార్ తదితరులు ఉన్నారు.



వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న నోడల్ అధికారి ప్రసాదరావు

అందరి సహకారంతోనే అభివృద్ధి



మాట్లాడుతున్న ఎంపీపీ దీప

సరుబుజ్జిలి: అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో మండల పరిషత్‌ను అభివృద్ధి చేయడం జరుగుతుందని బూర్జ ఎంపీపీ కర్నేని దీప తెలిపారు. బూర్జ మండల పరిషత్ కార్యాలయంలో సమావేశ మందిరంలో 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మండల బడ్జెట్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ఎంపీడీఓ ఎం.రవీంద్ర బాబు గురువారం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను ఎంపీపీతోపాటు, వైస్ ఎంపీపీ బుడుమూరు సూర్యారావు ఆమోదం తెలిపారు.

మండల పరిషత్ సాధారణ నిధులు రూ.26. 55 లక్షలు వెచ్చించి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు వెల్లడించారు. సామాజిక అభివృద్ధి, జీత భత్యాలు కింద రూ.1.12 కోట్లు ఖర్చుచేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురం రామారావు, మండల ప్రత్యేకాహ్వానితుడు కర్నేని నాగేశ్వరరావు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

సారవకోట: గ్రామాల్లోని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు తెలిపారు. మండలంలోని కుమ్మరిగుంట పంచాయతీ సింగంవలస గ్రామంలో పలు శాఖల అధికారులతో కలిసి గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను విడతల వారీగా పరిష్కరించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. విద్యుత్ స్తంభాలు సరిచేయాలని, మురుగు నీటి కాలువలు నిర్మించాలని, గ్రామంలో 20 మంది విద్యార్థులున్నారని, పాఠశాలను పునః ప్రారంభించాలని కోరారు. ఈ సమస్యలపై తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఎంపీపీ సూచించారు. వైఎస్సార్‌సీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నాల వెంకట సత్యనారాయణ, విద్యుత్ శాఖ ఏఈ రమేష్, సచివాలయ సిబ్బంది, ఆదివాసీ సంక్షేమ పరిషత్ అధ్యక్షుడు వాబ యోగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



గ్రామస్తులతో చర్చిస్తున్న ఎంపీపీ కూర్మినాయుడు

రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు

సరుబుజ్జిలి: ధాన్యం సేకరణ విషయంలో మిల్లుల యజమానులు ఎటువంటి ఇబ్బందులకు గురిచేసినా కఠిన చర్యలు తీసుకుంటామని బూర్జ తహసీల్దార్ సనపల రమణారావు హెచ్చరించారు. బూర్జ మండలం డొంకలపర్త గ్రామ సమీపంలో గల ధాన్యం మిల్లును గురువారం తనిఖీ చేశారు. మిల్లుకు ధాన్యం తెస్తున్న రైతుల నుంచి అదనపు ధాన్యం ఇస్తే తప్ప అన్‌లోడ్ చేసే ప్రసక్తేలేదని పలువురు రైతులు ఫిర్యాదు చేశారన్నారు. మిల్లు యజమానిపై తహసీల్దార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల వద్ద నుంచి సమాచారం తీసుకుని, పూర్తి విచారణ చేపట్టి మిల్లు యజమానిపై చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ తెలిపారు. సరకు వచ్చిన వెంటనే అన్‌లోడ్ చేయాలన్నారు.



మిల్లు యజమానితో మాట్లాడుతున్న తహసీల్దార్ రమణారావు

గోదాంలో బియ్యం నిల్వల పరిశీలన

ఆమదాలవలస రూరల్: గోదాంలో బియ్యం నిల్వలు సక్రమంగా నిర్వహించాలని రాష్ట్ర గిడ్డంగుల సంస్థ రీజనల్ మేనేజర్ బి.రవికుమార్ సూచించారు. ఆయన గురువారం ఆమదాలవలస మండల పరిషత్ కార్యాలయానికి ఎదురుగా ఉన్న గిడ్డంగుల సంస్థ గోదాములను గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా గత సంవత్సరానికి సంబంధించిన బియ్యం నిల్వలు, ఈ ఏడాది బియ్యం సేకరణ వంటి అంశాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యాలయం రికార్డులు కూడా తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో స్థానిక గిడ్డంగుల సంస్థ బ్రాంచ్ మేనేజర్ వేణుగోపాలరావు పాల్గొన్నారు.